హక్కుల సాధనే లక్ష్యం

అలంపూర్: కార్మికుల హక్కులు సాధనే లక్ష్యంగా నిరంతరం పోరాటం సాగిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎమ్మెలమ్మ అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం నిరసన కార్యక్రమంలో చేపట్టారు. సీపీఐ, సీపీఎం, సీఐటీయూ, వ్యవసాయ కార్మి, సంఘాలు, రైతు సంఘాల నాయకులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు అంబేడ్కర్ విగ్రహం నుంచి గాంధీచౌక్, చౌక్ బజార్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీలో ఏడాదికి 200 పనిదినాలు, రోజు వారి కూలీ రూ. 600 ఇవ్వాలన్నారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దబాబు సీపీఎం నాయకులు రాజు, నరసింహ్మ, రాఘవేంద్రయాదవ్, జీకే ఈదన్న, మద్దిలేటి, బంగారు రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఆధ్వర్యంలో

గద్వాల న్యూటౌన్: ప్రభుత్వరంగ బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలను బలోపేతం చేయాలని ఏఐఐఈఏ గద్వాల బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. బ్యాకింగ్, ఇన్సూరెన్స్ రంగాల్లో శాశ్వత ఉద్యోగాల నియామకాలు చేపట్టాలన్నారు. నేషనల్ పెన్షన్ స్కీం రద్దు చేసి, 1995 పెన్షన్ స్కీం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐసీఈయూ ఉపాధ్యక్షుడు సూరజ్, ఉపాధ్యక్షుడు శివశంకర్, రాఘవేంద్ర, మల్లికార్జున్, రంగయ్య, ప్రవీణ్‌కుమార్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.


అలంపూర్‌లో సమ్మెలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎమ్మెలమ్మ

సీఐటీయూ ఆధ్వర్యంలో

అయిజ: మండల కేంద్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నరసింహ, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక కోడ్‌లు రద్దు చేయాలి

రాజోళి: కార్మిక వ్యతిరేక కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి అన్నారు. శాంతినగర్ పట్టణంలో జరిగిన సమ్మెలో వడ్డేపల్లి, రాజోళి, మానవపాడు మండలాల నుంచి వచ్చిన సీఐటీయూ నాయకులు సమ్మెలో పాల్గొన్నారు. హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి సాధించుకుందామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి విజయ్ కుమార్, ఆయా మండలాల సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.


అలంపూర్ సార్వత్రిక సమ్మెలో సీపీఐ నాయకులు


అయిజలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎల్ఐసీ ఉద్యోగులు

క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



అలంపూర్: కర్నూలులోని ఎమ్మెల్సీ నివాసంలో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును ఎమ్మెల్యే విజయుడు బుధవారం అందజేశారు. మానవపాడు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన బోయ లక్ష్మీదేవమ్మకు రూ.13,500 మంజూరైనట్లు పేర్కొన్నారు.

జాతీయ రహదారిపై కంటైనర్ బోల్తా



మానవపాడు: జాతీయ రహదారి– 44పై కంటైనర్ బోల్తా పడిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. జల్లాపురం శివారు ప్రాంతంలో హైదరాబాద్ నుంచి కర్నూలు వైపుగా వెళ్తున్న కంటైనర్‌ను వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో కంటైనర్ రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ క్రమంలో లారీ వెనుక వస్తున్న కారు లారీని ఢీ కొట్టగా కారులో ఉన్న వెంకటసత్య పృథ్వీకి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని హైవే అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అదుపుతప్పి కాల్వలో పడిన ట్రాక్టర్



అయిజ: మండలంలోని ఉప్పల క్యాంప్ సమీపంలోని ఆర్డీఎస్ కెనాల్ వద్ద బుధవారం ట్రాక్టర్ అదుపుతప్పి కాల్వలో పడింది. డ్రైవర్ చిన్నతిమ్మప్ప అప్రమత్తమై పక్కకు దూకడంతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు.

జీవితం దేశం కోసం



అయిజ: జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా బుధవారం ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా ప్రముఖ్ ఆంజనేయులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య జీవతం కోసం.. జీవితం దేశం కోసం అనే నినాదంతో ఏబీవీపీ సంఘటనాత్మకంగా ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మల్లికార్జున్, మునిస్వామి, వెంకటేష్, లోకేష్, శ్రీధర్‌రెడ్డి, నరేష్, అశోక్, రాఘవేంద్ర, నిఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు చండీయాగం



ధరూరు: మండల కేంద్రంలోని కాళికాదేవీ ఆలయంలో గురువారం చండీయాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు కిష్టాచార్యులు బుధవారం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

పూర్వ విద్యార్థికి సత్కారం



అయిజ: ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో మేడికొండ పాఠశాలకు చెందిన జ్యోతి 539 మార్కులు సాధించింది. ఈ క్రమంలో విద్యార్థినిని బుధవారం ఉపాధ్యాయులు సత్కరించారు. అదే గ్రామానికి చెందిన ఈశ్వర్ రూ.5,000 నగదును ప్రోత్సాహకంగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తిమ్మారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ, ఉపాధ్యాయులు కృష్ణగౌడ్, తిమ్మప్ప, ఏబేలు, రూతు, రామానాయుడు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి సంబరాలు

ధరూరు: ఐకేపీ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు బుధవారం మండల పరిధిలోని అల్వలపాడు, ధరూరు, ర్యాలంపాడు, మార్లబీడు తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపీ సీసీలు జయరాజ్, నవీన్‌కుమార్ మాట్లాడారు. ప్రతి గ్రామ సంఘం సభ్యురాలు ప్రతినెల సమావేశాలు ఏర్పాటు చేసుకుని బుక్ కీపర్ ద్వారా పొదుపు, అప్పులను సక్రమంగా రాయించుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా ఇతరులకు రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. 14 ఏళ్ల నుంచి 18 ఏళ్ల మధ్య ఉన్న బాలబాలికలతో స్నేహ సంఘాలను ఏర్పాటు చేయించాలని సూచించారు.


ధరూరులో మహిళా శక్తి సంబరాల్లో మహిళల సంఘాల సభ్యులు

సంఘంలో లేని మహిళలను వారి ఇళ్లకు వెళ్లి బొట్టు పెట్టి సంఘంలో చేరాలని కోరారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శోభారాణి, సీసీలు రాఘవేంద్ర, శేఖర్, వీఓలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

కేటీదొడ్డి/ధరూరు/ఎర్రవల్లి: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల విద్యాధికారి వెంకటేశ్వర్‌రావు సూచించారు. మండల పరిధిలోని కొండాపురం పాఠశాలను బుధవారం సందర్శించారు. మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

☆ ధరూరు మండల పరిధిలోని ద్యాగదొడ్డి, నెట్టెంపాడు, నాగర్‌దొడ్డి గ్రామాల్లోని పాఠశాలలను బుధవారం ఎంఈఓ రవీంద్రబాబు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం నాణ్యతగా అందించాలన్నారు. ఎఫ్ఆర్ఎస్‌ను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

☆ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల విద్యాధికారి అమీర్‌పాషా అన్నారు. ఎర్రవల్లి మండల పరిధిలోని దువాసిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఎఫ్ఎల్ఎస్, బేస్‌లైన్ పరీక్షల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయభాస్కర్, ఆర్థర్, బాలకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.


కొండాపురంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్


పచ్చర్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ ఇస్తున్న అధికారులు


షేకుపల్లిలో భూమిపూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

రాజోళి: మండలంలోని పచ్చర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బుధవారం అధికారులు మార్కింగ్ ఇచ్చారు. విడతల వారీగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. 12 ఇళ్లకు మార్కింగ్ ఇచ్చినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కుమార్, పెద్దిరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

ముగ్గుపోసి పనులు ప్రారంభం

ఎర్రవల్లి: మండల పరిధిలోని షేకుపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కాంగ్రెస్ నాయకుడు సోమనాద్రి ముగ్గుపోసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఎంజీ కృష్ణ, యువరాజు, నర్సిరెడ్డి, నారాయణ, వెంకటేష్, బీచుపల్లి, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుకు దరఖాస్తులు

అయిజ: జిల్లాలో ఆయిల్‌పాం సాగుకు ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి మహేష్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రైతులు భూమి పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లతో ఉద్యాన శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

నానో యూరియాపై అవగాహన

వనపర్తి రూరల్: మండలంలోని నాగవరం రైతు వేదికలో కోరమండల్ ఫర్టిలైజర్ కంపెనీ ప్రతినిధి గోవిందరావు ఆధ్వర్యంలో నానో యూరియాపై బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్‌నాయక్, జిల్లా ఉద్యాన అధికారి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడారు. న్యానో యూరియా, డీఏపీ పనితనం, వినియోగ పద్ధతులు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, క్లస్టర్ విస్తరణ అధికారులు, ఉద్యాన అధికారులు, ఫ్రీ యూనిక్ కంపెనీ వారు, కోరమండల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ మల్లురవిని సన్మానించిన నాయకులు



ఎర్రవల్లి: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవిని కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలో జరిగే ఓ కార్యక్రమానికి వెళ్తుండగా ఎర్రవల్లి కూడలిలో పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రవి, నర్సింహులు, శ్యామ్, లక్ష్మన్న, తిరుపతయ్య, మందా జగన్నాథం, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసమే షీటీం



మానవపాడు: మహిళల భద్రత కోసమే షీటీం పనిచేస్తుందని ఎంఈఓ శివప్రసాద్, షీటీం ఇన్‌చార్జ్ ఎస్ఐ తేజశ్విని అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గుడు టచ్.. బ్యాడ్ టచ్, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, అంశాలపై అవగాహన కల్పించారు. వేధింపులకు గురైన వారు 87126 70312, డయల్ 100ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు శేషన్న, దివ్యవాణి, హన్మంతు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై దాడి అమానుషం

గట్టు: రెవెన్యూ ఉద్యోగిపై దాడి చేయడం అమానుషమని, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని మండల కేంద్రంలోని రెవెన్యూ ఉద్యోగులు డిమాండ్ చేశారు. బుధవారం గట్టు తహసీల్దార్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నిరసన తెలియజేశారు. గద్వాల తహసీల్దార్ కార్యాలయంలో విధి నిర్వహణలో ఉన్న ఆర్ఐ రామకృష్ణపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆర్ఐ రాజు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మానవపాడు: ఆర్ఐ రామకృష్ణపై ఓ ఉద్యోగి దాడిచేయడం హేయమైన చర్యని, అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మానవపాడు తహసీల్దార్ జోషి శ్రీనివాస్‌శర్మ అన్నారు. మండల కేంద్రంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ కరుణకార్, ఆర్ఐ గురురాజ్, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


గట్టులో నిరసన తెలియజేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

నల్లబ్యాడ్జీలతో నిరసన

ఎర్రవల్లి: ఇటిక్యాల రెవెన్యూ కార్యాలయంలో గద్వాల ఆర్ఐపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన చేపట్టారు. తహసీల్దార్ భద్రప్ప సిబ్బందితో కలిసి నల్లబ్యాడ్జీలను ధరించి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీటీ నందిని, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ సిబ్బందిపై దాడి హేయం

ఎర్రవల్లి: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి ఆలయానికి చెందిన భూములను పరిరక్షించేందుకు వెళ్లిన ఆలయ సిబ్బందిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీచుపల్లి ఆలయ ఈఓ రామన్‌గౌడ్ అన్నారు. బుధవారం బీచుపల్లి అంజనేయస్వామి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఉద్యోగులపై జరిగిన దాడికి నిరసనగా ఆలయ సిబ్బందితో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆలయ భూములను రక్షించేందుకు వెళ్లిన ఏఓ రమాదేవి, సిబ్బందిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దాడికి కారణమైన వారిపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మారుతిచారి, సందీప్ ఆచారి, వాల్మీకి పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు.


బీచుపల్లిలో నిరసన తెలుపుతున్న ఆలయ సిబ్బంది

బదిలీలతో కూడిన పదోన్నతులు కల్పించాలి

అయిజ: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఖాళీ ఉపాధ్యాయ పోస్టులకు బదిలీలతో కూడిన పదోన్నతులు కల్పించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలల వద్ద పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, నూతన హెల్త్ పాలసీని రూపొందించి, ప్రీమియంతో కూడిన హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఎస్జీటీలకు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలన్నారు. అదే విధంగా 2023 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం, సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, రెగ్యులర్ ఎంఈఓ, డిప్యూటీ ఈఓ, డైట్ లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.


పులికల్ గ్రామంలో సభ్యత్వం చేయిస్తున్న పీఆర్టీయూ నాయకులు

మధ్యాహ్న భోజనం పునఃప్రారంభం

గట్టు: చాగదోన ఉన్నత పాఠశాలలో నిలిచిపోయిన మధ్యాహ్న భోజన పథకాన్ని పునః ప్రారంభించారు. బుధవారం ఉన్నత పాఠశాలను ఇన్‌చార్జ్ ఎంఈఓ వెంకటేశ్వర్లు సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిలిచి పోవడంతో విద్యార్థులు ఇళ్ల నుంచి టిఫిన్ బాక్స్‌లను తీసుకు వస్తున్న తరుణంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువకులు పాఠశాలను సందర్శించి ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇన్‌చార్జ్ ఎంఈఓ పాఠశాలను సందర్శించి, హెచ్‌ఎం మోహన్‌రెడ్డితో పాటుగా వంట ఏజెన్సీ నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు. బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, బిల్లులు చెల్లించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులు ఇన్‌చార్జ్ ఎంఈఓ దృష్టికి తీసుకొచ్చారు. బిల్లులు తప్పకుండా చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, మధ్యాహ్న భోజనాన్ని కొనసాగించాలని ఎంఈఓ వంట ఏజెన్సీ నిర్వహకులకు సూచించడంతో భోజన పథకాన్ని పునః ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వంట ఏజెన్సీ నిర్వాహకులు, ఉపాధ్యాయులతో చర్చిస్తున్న వెంకటేశ్వర్లు

బీఎల్వోలు అందుబాటులో ఉండాలి

మానవపాడు: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ జోషి శ్రీనివాస్ శర్మ, ట్రైనర్ వెంకటేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మానవపాడు, ఇటిక్యాల మండలాల బీఎల్వోలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో వివరాలు సరిచూసుకోవాలన్నారు. బీఎల్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, బీఎల్వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ జోషి శ్రీనివాస్‌శర్మ

గుంటుకకు ఫుల్ డిమాండ్

- కలుపుతీత పనుల్లో రైతన్నలు బిజీ
- రోజుకు రూ.1,500 నుంచి రూ.2,000 వసూలు

కేటీదొడ్డి: వ్యవసాయ పనులు చేసేందుకు ఆధునిక యంత్రాలు ఎన్ని వచ్చినా.. కొన్ని పనులకు మాత్రం కాడెద్దులు, గుంటుకల అవసరం ఎంతో ఉంది. ప్రస్తుతం పత్తి, కంది, సోయా పంటలు కలుపుతీత దశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాడెద్దులు ద్వారా గుంటకతో కలుపు తొలగించేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. దీంతో గ్రామాల్లో కాడెద్దులు, గుంటుకలు ఉన్న రైతులకు ఫుల్ డిమాండ్ నెలకొంది.

రోజుకు రూ.2,000 వరకు..

కలుపుతీత పనులు కొనసాగుతుండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో కాడెద్దులు ఉన్న వారిని రైతులు ఆశ్రయిస్తున్నారు. కలుపుతీతకు రోజుకు రూ.1,500 నుంచి రూ.2,000 వసూలు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో రోజుల తరబడి ఆగి కలుపు తీయించుకోవాల్సి వస్తుందని పలువురు రైతులు వాపోతున్నారు. కొందరు రైతులు కాడెద్దులు ఉన్న రైతులకు ముందుస్తుగా డబ్బులు చెల్లించి కలుపుతీత తదితర పనులు చేయించుకుంటున్నట్లు పేర్కొంటున్నారు.


గువ్వలదిన్నెలో గుంటుక పాస్తున్న రైతు

వేధిస్తున్న కలుపు సమస్య

మండలంలో అధికంగా వర్షాధార పంటలైన పత్తి, కంది, సోయా సాగు చేస్తున్నారు. పంటలకు అనుగుణంగా వర్షాలు కురవడంతో పంట చేలల్లో ఏపుగా కలుపు మొక్కలు పెరిగాయి. కలుపు తీసేందుకు సరైన యంత్రాలు అందుబాటులో లేకపోవడంతో కాడెద్దుల గుంటుకలకు డిమాండ్ పెరిగింది. ఇదే అదునుగా భావించిన కాడెద్దులు ఉన్న రైతులు రోజుకు రూ. వేలల్లో వసూలు చేస్తున్నారు.

ముందస్తుగా చెల్లిస్తున్నాం

పంటచేలో కలుపు విపరీతంగా పెరిగింది. తప్పనిసరిగా గుంటుకతో కలుపు తీయాల్సి ఉంటుంది. కాడెద్దులు, గుంటుకలు అవసరం తప్పనిసరిగా ఉంది. గుంటుకల కోసం ముందుస్తుగా డబ్బులు సైతం చెల్లిస్తున్నాం. రోజుకు రూ.2,000 వరకు వసూలు చేస్తున్నారు.

– చిన్నరాములుగౌడ్, కేటీదొడ్డి